# రెండో పెళ్ళి

**–ఆచంట హైమవతి**

సుచిత్ర చెప్పిన విషయం విన్న జ్యోతి నిన్న సాయం కాలం నుంచీ ఆలోచిస్తూనే ఉంది. ఆ విషయాన్ని కొంచెం సేపు పక్కకినెట్టి మిగతా పనుల్లో లీనమౌదా మని ప్రయత్నించిన కొద్దీ మనస్సు మొండికేసి ఆమె మాట వినటంలేదు.

సుచిత్ర గత మూడేళ్ళుగా మూర్తిగారి దగ్గర పి.ఏ.గా పనిచేస్తోంది. ఇంట్లోని ఇబ్బందులు కొన్ని సుచిత్ర జీతంతో తీరినా, కొంత ఆమె కోసం జాగ్రత్త చేస్తున్నారు. ఆమెను సుఖపడే ఇంట్లో ఇచ్చి చెయ్యాలని వారి తాపత్రయం.

ఆఫీసుకెడ్తూ సుచిత్ర తల్లికి 'బై' చెప్పి గుమ్మం దాటబోతూ ఉండగా "సుచీ! నువ్వు మనస్ఫూర్తిగానే చెప్పావా? మూర్తిగారిని గురించిన నీ అభిప్రాయం?"

"ఊఁ! నా సంగతి నీకు తెలియదామ్మా? ఒకటికి నాలుగుసార్లు ఆలోచించకుండా నేనే నిశ్చయానికీ రానని? సాయంకాలం నేను కొంచెం లేటుగా వస్తానమ్మా! ఆఫీసులో పనుంది" అని చెప్పి గబగబ మెట్లు దిగింది సుచిత్ర.

గదిలోంచి బయటకొచ్చిన అశోక్ భార్య వైపు చూసి అర్థపూర్ణంగా నవ్వాడు. అతని నవ్వులో ఎంతో బరువు దిగిపోయిన భావం కనుపించి ఖిన్నురాలైంది జ్యోతి.

నిదానంగా తనవైపు చూసిన భార్య కన్నుల్లో పుట్టెడు– బెంగ. బుద్ధిమంతురాలు, అందాల రాశియైన తమ గారాల కూతురుకి తాము తగిన న్యాయం చెయ్యలేక పోతున్నామనీ, ఆ పిల్లే తన పెళ్ళి సమస్యకు ఒక పరిష్కారం నిశ్చయించిందనీ, తమ అసమర్థతను సంఘం వేలెత్తి చూపి హేళన చేస్తుందనీ... ఇలా ఎన్నెన్నో భావాలు ఆమె చూపుల్లో కనిపించాయి అశోక్‌కి.

భార్య దగ్గరగా వచ్చి, ఆమె భుజం సన్నగా తట్టి "జ్యోతీ! డోంట్ వర్రీ! సాయంకాలం సుచిత్రతో మరికాస్త వివరంగా మాట్లాడదాం... సరేనా! అంటూ అనునయించాడు అశోక్.

"సాయంకాలం వరకూ ఆలోచనలతో వేగిపోవా లన్నమాట నేను" అనుకొని నిట్టూరుస్తూ భర్తకి కేరియర్ సర్దటానికి లేచింది జ్యోతి.

మధ్యాహ్నం పనులన్నీ పూర్తిచేసుకుని నడుము వాలుస్తూ ఎదర గోడనున్న ఫోటోమీద పడింది జ్యోతి దృష్టి. ఆ ఫొటోలో తను, తన భర్త, అతని తల్లిదండ్రులు, తన తల్లిదండ్రులు కలిసి తన పెళ్ళిలో తీయించు కున్నది.

ఏ ఇల్లు మారినా ఆ ఫొటో మాత్రం ఏదో ఒక గోడని తప్పక ఆక్రమిస్తుంది. ఆమె విశ్రాంతి కోరి పడుకుందే కాని నిద్ర రావటంలేదు. ఏదో... తెలియని అసౌకర్యం. చటుక్కున ఆమెకు తనపెళ్ళినాటి విష యాలు గుర్తుకొచ్చాయి. ఈనాటి విషయాలకి– తన పెళ్ళినాటి విషయాలకి కొంత పోలిక కనిపిస్తున్నది. కాని... వాటిల్లో కొంత తేడా కూడా కనిపిస్తున్నది. ఆనాడు–

❖ ❖ ❖

ఎస్.ఎస్.ఎల్.సి. పాసైన వెంటనే సంబంధాలు వెతకసాగాడు జ్యోతి తండ్రి. గంతకు తగ్గ బొంత! అన్నట్లు తన శక్తితోనే సామాన్య సంబంధాలు తీసు కొచ్చాడు. వరునివైపు వారి ఆశలైతేనేమి, అవసరా లైతేనేమి అతడి శక్తికి మించి అడగటంతో నిరాశలో మునిగిపోయాడు.

మొదటి కూతురు పెళ్ళి అతి సామాన్యంగానే నెరవేర్చాడు. రెండో కూతురు జ్యోతి పెళ్ళినాటికి వర కట్నాల ధర హెచ్చుటం, తను పొదుపు చేసింది ఒక

## జంట

నువ్వే డిటర్జెంటు వాడు
రాజకీయ అవినీతి మురికిని
తొలగించలేవు
నువ్వే మందులు వాడు
బలిసిన రాజకీయ దోమల్ని
సాగనంపలేవు
ఆపరేషన్‌కి అవకాశం లేని
అతుక్కున్న జంట
అవినీతి, రాజకీయం.

–మాధవీ సనారా

మూలక్కూడా చాలకపోవటం అతడిని క్రుంగదీసింది. లాంఛనాల దగ్గర తూగలేకపోవటంతో సెటిల్ కాబోతున్న రెండు, మూడు సంబంధాలు వెనుతిరిగి పోయాయి.

అంతలో స్నేహితుడి బావమరిదికి భార్య పోవటం వల్ల రెండో పెళ్ళికి సంబంధాలు వెతుకుతున్నారని చెప్పి "మా బావమరిది చిన్నవాడే! దురదృష్టవశాత్తూ భార్య గతించిందే గాని... ఇంకా పిల్లలు కూడా లేరు. రెండేళ్ళు కాలేదింకా పెళ్ళై. మీ జ్యోతికి ఈడైన సంబంధమే! పొగడ్డం కాదు గాని మా బావమరిది మంచివాడు" అన్నాడు.

స్నేహితుని బావమరిది స్థితికి చంకలు గుద్దుకోలేదు గాని, తనకి ప్రయోజనకారి అవుతుందేమో ఆశపడ్డాడు జ్యోతి తండ్రి. భార్యతో ఆలోచించి జ్యోతి వినకపోతే మరికాస్త అనునయించి, నచ్చచెప్పమన్నాడు.

పరిస్థితి వివరించి ఎంత నచ్చచెప్పినా జ్యోతి ఒప్పుకోలేదు.

మరీ బలవంత పెడ్తే ఎక్కెక్కి ఏడ్చింది. తనకసలు పెళ్ళే వద్దంది. జ్యోతిని ఒప్పించటానికి మిత్రుడి దగ్గర మరికొన్ని రోజులు గడువు కోరాడు జ్యోతి తండ్రి.

జ్యోతికి చిన్ననాటి స్నేహితులు అశోక్, అతని చెల్లెలు. వాళ్ళతో తన స్థితి చెప్పుకుంది జ్యోతి.

"అతనికి రెండో పెళ్ళి అనే కారణం తప్ప ఆ సంబంధాన్ని కాదనటానికి మరొక వెలితేమీ లేదు కదే! అలాంటప్పుడు.....!'' అంటూ నాన్చేసింది స్నేహితురాలు.

"అదేనే... ఆ రెండో పెళ్ళి అనే విషయమే నాకు బొత్తిగా ఇష్టంలేదు. వాళ్ళు ఆ మొదటి భార్యని మరువలేరు. ఒకవేళ అతను భార్యని మరచిపోయినా... ఊంహు! భార్యని మరచిపోయే వాళ్ళంటే నాకు అస్సలు సదభిప్రాయంలేదు. ఒద్దే... నాకిష్టం లేదంతే" అనేసింది జ్యోతి. ఆపుకున్నా ఆగని దుఃఖం వచ్చేసింది జ్యోతికి. అనునయించటం తప్ప- ఇంకేమీ చెయ్యలేక ఊరుకుంది స్నేహితురాలు.

జ్యోతి వెళ్ళిపోయిన తర్వాత కూడా చాలాసేపు అవే విషయాలు చర్చిస్తూ కూచున్నారు అశోక్, అతని చెల్లెలు.

ఒక గొప్పింటి సంబంధం వచ్చింది అశోక్‌కి. ఇంచుమించు కుదిరిపోయినట్లే! మొదట్నుంచీ వరకట్న విరోధి అశోక్. కలిగినింటి సంబంధం కదా...

## సూర్యోదర్శం

ఉదయాస్తమయాలు ఊరకే రావు
ఉజ్జ్వలించిన తపస్సులోనే అవి పుడతాయి
ఉదయం ఎంత కమనీయమో
అస్తమయం అంత మహనీయమే
మనిషి ప్రయాణం / సూర్యుని గమనం లాంటిదే
కానీ సూర్యునికీ మనిషి ఉన్న తేడా
కఠినమైన సమయపాలనలోనే
సమయం ఎంతో విలువైంది
దాన్ని మించిన అమూల్య పదార్థం
ధరాతలంలో లేనేలేదు
దాన్ని సద్వినియోగం చేసుకొన్నవాడు
ధరణిపై వెలిగే సూర్యుడే అవుతాడు
సూర్యునిలా ఉదయించాలనీ
సూర్యునిలాగే అస్తమించాలనీ
కోరుకునే ఓ మనిషీ!
సూర్యునిలోని గుణాలను పట్టుకో!
ధైర్యంగా నీ శిరస్సుపై పెట్టుకో!
ఉదయాస్తమయ శిఖరాల/ అంచుల్ని ముట్టుకో!!

## మనోనేత్ర మాధుర్యం

కళ్లు అక్షరాలను తింటాయి/కమ్మని అనుభూతుల్ని
కనబడని మనస్సుకు అందించేందుకు
మనస్సు కనబడకున్నా/ కనులను ప్రేరేపిస్తుంది
కాంతి తీరాలవైపు సాగిపోయేందుకు
శాంతి ద్వారాలను తెరిచేందుకు
మనస్సు ఆనందిస్తేనే
కనులు మూతపడతాయి
కనులు మూతపడితేనే
మనసు తృప్తిపడుతుంది
కనులూ మనసూ ఒకటిగా నడవకుంటే
కాళ్లు తడబడుతాయి
కాళ్లను నడిపించే మెదడుకు
అనుక్షణం మనసే మూలకం
అన్నివేళలా కనులు కీలకం
అందుకే కనులు చెప్పే కథలు
ఆజీవనాంతం నడచివస్తాయి!
అనుభవామృతాలను వెలికితీస్తాయి!!

-డా॥ అయాచితం నటేశ్వరశర్మ

కష్టసుఖాల్లో తోడుంటారని, తమకు కొంత నిశ్చింత... అనీ ఒప్పుకుంది అశోక్ తల్లి. తండ్రి తటస్థుడుగా ఉన్నాడు.

ధనవంతుల మనస్తత్వాల మీద ఉండే అసంతృప్తి ఒకవైపు బాధిస్తోంది అశోక్‌ని. ఎటూ తేల్చుకోలేని సమయంలో జ్యోతి వచ్చి, తన సమస్య చెప్పి దుఃఖ పడటం వల్ల కొంత, తన చెల్లెలి సలహా వల్ల కొంత అశోక్ ఆలోచనా కోణం మార్చాల్సి వచ్చింది.

చివరికి జ్యోతినే చేసుకోవాలని నిర్ణయానికి వచ్చాడు అశోక్.

ఆ విషయంలో అశోక్ ఇంటిలో చాలా వాదనలే జరిగాయి.

కలిగినింటి వాళ్ళైతే అవసరంలో నీకు సహాయ పడతారుగదా! అనుకున్నాను. జ్యోతీవాళ్ళూ మనలాంటి మధ్య తరగతి కుటుంబీకులే. జోగీ-జోగీ రాసుకుంటే... బూడిద రాలినట్లు!" సాగదీస్తూ అంది అశోక్ తల్లి. ఆమెకు ఆ శ్రీమంతుల సంబంధం వదలు కోవటం బాధగా ఉంది.

తల్లికేదో నచ్చచెప్పబోయాడు అశోక్. "మాట్లాడకుండా వెళ్ళిపో నువ్వు!" అన్నట్లు సైగ చేసిన చెల్లెలి సలహా అనుసరించాడు.

రాత్రి భోజనాల దగ్గర "సరే... మీ అందరికీ ఇష్టమైతే అలాగే కానీండి. జ్యోతికేం?... బంగారం లాంటి పిల్ల. నాకిష్టమే!" అంది అశోక్ తల్లి. తండ్రి ఇప్పుడూ తటస్తుడే!

అలా... ఆనాడు జ్యోతి-అశోక్‌ల పెళ్ళి జరిగింది. ఇప్పటికీ రెండో పెళ్ళివాడంటే జ్యోతికి అయిష్టమే!

"రెండో పెళ్ళివాడు ఒద్దే ఒద్దనుకున్నాన్నేను. నా కూతురు రెండో పెళ్ళి సంబంధం అయినా కూడా అదే కావాలని పట్టు పడుతోంది. నాకు పూర్తి విరుద్ధం. విచిత్రంగా ఉంది దాని పద్ధతి. ఇంక ఆయన, పిల్లలు వచ్చే వేళయింది" అనుకుంటూ లేచి మళ్ళీ పనిలో పడింది జ్యోతి – ఆ రాత్రి.

❖ ❖ ❖

"అమ్మా.. ఎన్నిసార్లంటావ్ రెండో పెళ్ళివాడు- రెండో పెళ్ళివాడని? ఏం రెండోపెళ్ళివాడైతే ఏమిటిట? అతడు మాత్రం అందరిలాంటివాడు కాడా? మళ్ళీ పెళ్ళి చేసుకుని కుటుంబంతో ఉండాలని అనుకో కూడదా? ఈ రోజుల్లో ఆడవాళ్ళు... ఒక పిల్ల తల్లైనా భర్తపోతే మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా ఇష్టపడి చేస్తున్నారు. వరుళ్ళు కూడా కాలంతో మారి ఆదర్శంగానే అంగీకరిస్తున్నారు. లోకం కూడా హర్షిస్తోంది!..."

కూతురి మాటలకి అడ్డొస్తూ "నాలుగేళ్ళ పిల్లమొద్దు కూడా ఉందిటగా! ఇప్పట్నుంచీ దాన్ని పెంచుతూ కూచో సరిపోతుంది. అదేదో సినిమాలో చూపించినట్లు నీకు పుట్టు పిల్లల ధ్యాసలో ఆ సవితి కూతురుకి అన్యాయం జరుగుతుందని ముందే ఆపరేషన్ చేయించుకున్నావా ఏమిటి ఖర్మ?" వెటకారంగా అంది.

## రైతు నానీలు

ఎన్నిసార్లు విత్తినా
మొలకెత్తని
విత్తనం
నకిలీ విత్తనాలు

ఎంత స్ప్రే చేసినా
చావని
పురుగులు
నకిలీ పురుగు మందులు

ఎంత ఎరువేసినా
పెరగని
పైరు
కల్తీ ఎరువులు

ఇంటి ముందు
యాపచెట్టు
పేటెంటు చెట్టయింది
పండ్ల పుల్ల కరువు

ఊరినిండా నీళ్ళు
నడిసంద్రంలో
దాహార్తి
అన్నీ ఫ్లోరిన్ నీళ్లే

ముదిరిపోతున్న
వరినారు
బ్లాక్ మార్కెట్లో
ఎరువులు

ప్రాజెక్టులు
రైతు భూముల మునక
కంట్రాక్టర్లకు
డబ్బుల వరద

–మేరెడ్డి యాదగిరిరెడ్డి

తల్లి వెటకారపు మాటలు విని సన్నగా నవ్వింది సుచిత్ర. "అంతపని చెయ్యాలనుకోవటం లేదులేనేను. మూర్తి చాలా గంభీరమైన మనిషి. చాలా నిదానస్తులు. తనమీద ఆధారపడిన ఎవరికీ అన్యాయం జరగ నివ్వరు." అంతవరకూ చెప్పి, ఇంకెలా తల్లికి నచ్చ చెప్పాలా? అని ఆలోచించసాగింది సుచిత్ర.

వాళ్ళ పాప పుట్టిన కొత్తలోనే జబ్బు చేసి ఆమె పోయింది. మూర్తిగారి తల్లి చాలా పెద్దావిడ. ఎక్కువ తిరగలేదు. ఈ నాలుగేళ్ళు పనివాళ్ళ సాయంతో చాలా కష్టపడి పాపని పెంచారాయన. ఇప్పుడు కూడా ఈ పెళ్ళి ప్రపోజల్ నేనే తెచ్చానుగాని- ఆయన కాదు.అందుకాయన ఏమన్నారో తెలుసా? ముందు నువ్వు బాగా ఆలోచించి, తర్వాత మీ అమ్మ నాన్నలతో చర్చించి... అప్పుడు మళ్ళీ మాట్లాడదాం ఈ విషయం! అన్నారే గాని ఆయనేం తొందరపడలేదు" అంది సుచిత్ర.

"నీకూ-ఆయనకి పన్నెండేళ్ళు తేడా ఉంది తెలుసా?" అంది జ్యోతి బ్రహ్మాస్త్రం సంధించినంత ధీమాగా.

మళ్ళీ సన్నగా నవ్వింది సుచిత్ర. "మొదటి పెళ్ళివాడైతే పన్నెండేళ్ళ తేడా ఫరవాలేదన్నమాట! నాకంటే కొంచెం చిన్నవాడైనా కూడా ఫరవాలేదా? సంబంధాలు కుదరక ఏళ్ళకి ఏళ్ళు గడిచిపోతే... ఇక మున్ముందు నాకన్నా చిన్నవాళ్ళే ఉంటారు వరుళ్ళు. కదా! ఉన్న నిజం... లోకం తీరు... మన పరిస్థితులు అన్నీ ఆలోచించాలమ్మా" నచ్చచెప్తున్నట్లు అంది సుచిత్ర.

"అలా ఆలోచించటానికి మేమున్నాం కదే ఇంకా" నిష్టూరంగా అంది జ్యోతి. ఆమెకి కూతురు లోకవిరుద్ధంగా ఉన్నట్లనిపిస్తోంది.

"అదేనమ్మా... అదే... మీ అండ నాకు కావాలనే నా ఆరాటం! శక్తికి మించినవి సమకూర్చలేక, వాటికోసం ఆలోచించి, - అలమటించి మీరిద్దరూ నలిగిపోగూడదు. ఇంకా తమ్ముడున్నాడు. వాడికి చదువు చెప్పించాలి గదా! నెలకి ఒకరిద్దరు వచ్చి నన్ను చూసి వెడుతున్నారు. ఈ మూడేళ్ళ నుంచీ ప్రతీ సంబంధం కుదిరిపోతుందనే ఆశపడే దానివి నువ్వు. నేనూ అలాగే నమ్మేదాన్ని. కాని... కాని... సర్లే మళ్ళీ మొదటికి రావద్దు మనం!" తలొంచుకుంటూ అంది సుచిత్ర.

ఈ సంభాషణంతా నిశ్శబ్దంగా వింటున్నాడు

## పీవీ నానీలు

మనసును
మచ్చిక చేసుకో
సాధించాల్సింది / సాధన చేసుకో-
అతడు
కర్త, కర్మ, క్రియ
ఆమె అతడికి / గొప్ప ప్రేరణ
అమ్మ తర్వాత
అమృతం, అనురాగం
పంచేవాళ్ళు / అక్కా చెల్లెళ్ళు
దీపమా వెలగవే
కరెంటు బల్బు
గ్యారెంటీ ఎంతో / చెప్పలేము
కొళాయిల్లో
నీళ్ళొచ్చిన రోజునే
నీళ్ళల్లో / చేపలొస్తుంటాయి
మహాత్ముడు
మథర్ థెరిస్సా
కూడా ఉద్ధరించలేరు / నేడు విలువలను
ఉమ్మడి కుటుంబాలు
పటాపంచలై
స్వంత రక్తంలో / సైతం పరాయితనమే
ఎదిగినా పాలిచ్చే
పశువులు
ఎదిగితే హింసించే / శిశువులు
నాయకుల వాగ్దానాలు
ఎప్పుడూ
అలుపెరుగని / కొయ్యగుర్రాలే
అంగట్లో అన్నీ
ఉన్నాయి కానీ
ఆకాశంలో మాత్రమే / ధరలుంటున్నాయి
నాగళ్ళి
ఎద్దులు లాగినా
ఎద్దుల్ని కలిపి / దున్నించేది నాగలే
బీజం పడితే
ఒక ఆలోచన
అది గట్టిపడితే
ఇక ఆచరణ

-పి. వి. రమణకుమార్

ENTERED

# నా దేశం కోసం

ఎవరిక్కడ /కుసంస్కృతి నినాదాలు వినిపిస్తున్నది?
ఎందుకోసం / గళాల నిండా పదునెక్కిన మాటలు
విసురుతున్నది?
ఎవరి కోసం నిదురలేని ఉద్యమాలతో
గాయాల చెలిమలు / త్రవ్వుతున్నది?
కంచె చేనుమేస్తోంది!
దేశంలో దొంగలు పడ్డారు!!
నేనొక మాదిగ మిత్రుడితో
దోస్తీ చేస్తాను / ఒక ఆంధ్రా ఆప్తుడితో
అనుబంధం నెరపుతాను / ఒక గిరిజన తెగతో
సహ జీవనం చేస్తాను / మేమంతా ఒక్కటే...
మీరే... ఎవరో / మాకు తెలియాలి!?
నేనే తెలుసుకుంటాను
భారతీయుడిగా ఎందుకోసం / పుట్టానో
త్యాగాలతో అసువులు బాసిన
అమరులతో / ఈ రాత్రికి సంభాషిస్తాను
రేపటికి తిరుగుబాటునై
లేస్తాను!!

# నేను - నా దేశం

**నా** దేశం కాలిపోతుంటే
నాకు ఈ ఆకలి బాధేమిటి?!
దేశ పునాదులు కదిలిపోతుంటే
నాకు ఈ దేహం బాధేమిటి??
నేను నా దేహాన్ని జయిస్తాను
నా ఆకలిని వాయిదా వేస్తాను
మరణమే కదా / నా చివరి ఆస్తి
దానినే వెన్నంటి పెట్టుకుని తిరుగుతాను
చూస్తాను... / ధృతరాష్ట్ర వ్యవస్థలో
దుర్వినియోగమవుతున్నదేమిటో
వెతుకులాడతాను / పట్టుకుంటాను
నేనెందుకు రాబట్టుకోలేనో
కనుక్కుంటాను / ముసుగులు ధరించి
బాహ్యంగా సంచరిస్తోన్న
రహస్య రాబంధుల కోరల చెరనుండి
నేనొక కొత్త ప్రపంచాన్ని నిర్మిస్తాను
నేను / తిరుగుబాటును కంటాను!!

**-మండాది గోపీనాథ్**

అశోక్.

మాట్లాడరేం నాన్నా! మీరు కూడా నేను చేయబోయేది సమంజసం కాదంటారా? నా వయసుకి నాలుగేళ్ళ పాప ఉండటం విడ్డూరం కాదు గదా!" తండ్రిని చూస్తూ అంది సుచిత్ర.

వింటూ ఆలోచిస్తున్నాను సుచీ! పూర్వం ఈ "రెండో పెళ్ళి" అనే సందర్భమే ఎదురై మా పెళ్ళికి కారణమైంది. మళ్ళీ ఇప్పుడు నీ పెళ్ళికి కూడా ఈ "రెండో పెళ్ళి" అనే సందర్భమే ఎదురై నన్ను కాస్త తికమక పెడుతోంది. ఈ సందర్భం నాకు ఆశ్చర్యం కూడా కలిగిస్తోంది. మీ ఇద్దరి ఆలోచనలూ పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. ఆ విషయం కూడా నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది అన్నాడు అశోక్.

"ఇన్నీ చెప్తున్నారు గాని, మీ అభిప్రాయం చెప్పటంలేదు మీరు. అమ్మలాగే మీరు కూడా ఈ విషయాన్ని... అంటే అదే "రెండో పెళ్ళి" అనే విషయాన్ని ద్వేషిస్తున్నారా? మీరు మనుషుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోగలవారు. మూర్తిగార్ని చూశారు గదా! అతని వ్యక్తిత్వాన్ని గుర్తించలేదా? ఆ ఉత్తమునితో సాహచర్యం కూడదంటారా? నావైపు నుంచి కూడా ఆలోచించి చెప్పండి నాన్నా!" చెమర్చబోతున్న కళ్ళని పక్కకి తిప్పుకుంటూ అడిగింది సుచిత్ర.

"సరే! ఫైనల్‌గా నేనడగబోయే వాటికి జవాబు చెప్పు. ఇప్పటి ఈ నిశ్చయానికి భవిష్యత్తులో బాధపడననే నమ్మకం నీకుందా?"

"గత సంవత్సరంగా ప్రతిరోజూ తరచి... ఆలోచించి మరీ చేసుకున్న నిర్ణయంపై సంపూర్ణమైన నమ్మకం నాకుంది నాన్నా! ఆయన నాకంటే పన్నెండేళ్ళు పెద్ద అనే విషయం నాతోబాటు మీరిద్దరూ కూడా మరచిపోతే మంచిది నాన్నా!" కాంతి చిమ్మే కళ్ళతో అంది సుచిత్ర.

తాము ఒప్పుకున్నందుకు సుచిత్ర పడుతున్న సంతోషం చూశాక తన మనస్సుని కూడా సరిపెట్టుకుంటూ జ్యోతి కూడా చిరునవ్వుతో కూతురి భుజం తట్టి "మొత్తానికి గట్టిదానివేనే!" అంది.

"కాలం తెచ్చిన కరుకుతనం కూడా జీవితానికి పాఠమే!" అనుకుంటూ ధైర్యంగా నిశ్వసించాడు అశోక్.

అంతవరకూ తటస్తుడుగా ఉన్న సుచిత్ర తమ్ముడు అక్క దగ్గరగా వచ్చి "కంగ్రాచ్యులేషన్స్" అంటూ కరచాలనం చేశాడు. ■